

డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: వాహనదారులకు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని ఎస్ఐ కె పాపినాయుడు చెప్పారు. మండలంలోని అరకు సంత బయలులో శుక్రవారం ఆయన వాహన వాహన దారులతో మాట్లాడుతూ హెల్మెట్ తప్పని సరిగా పెట్టుకోవాలన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ద్విచక్ర వాహనంలో ప్రయాణించేట ప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించినట్లయితే జరిమాన తప్పదు అన్నారు. వాహనాలు నడిపేటప్పుడు నిర్లక్ష్యంగా నడిపితే చర్యలతో పాటు జరిమాణ కూడా విధించడం జరుగుతుందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే, లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిన వాహానాలను సీజ్ చేయడం జరుగుతుందని చెప్పారు.



మాట్లాడుతున్న ఎస్ఐ

హైడ్రో ప్రాజెక్ట్‌ను వ్యతిరేకిస్తూ..

గ్రామసభలో తీర్మానం



తీర్మానం చేస్తున్న గిరిజనులు

ప్రజాశక్తి-పాడేరు: మండలంలోని మోదపల్లి పంచాయతీలో శుక్రవారం నిర్వహించిన గ్రామసభ లో హైడ్రో పవర ప్రాజెక్టుకు వ్యతిరేకంగా ఈ పంచాయతీ గ్రామాల గిరిజనులు తీర్మానం చేశారు. ఈ గ్రామ సభలో మాజీ సర్పంచ్ మోదపల్లి పాలికి లక్కు మాట్లాడుతూ, గిరిజన ప్రాంతంలో ఉన్న హక్కులు, చట్టాలను ఉల్లంఘిస్తున్న అతి ప్రమాదకరమైన హైడ్రో పవర్ ప్రోజెక్టును వ్యతిరేకిస్తూ తీర్మానం చేస్తున్నామని చెప్పారు. ఈ తీర్మానానికి గ్రామసభ ఆమోదం తెలిపిందని, అదానీ, నవయుగ కంపెనీలకు ఇచ్చిన అనుమతులు 51,13 జి.ఒ లు రద్దు చేయాలని ఈ గ్రామసభలో తీర్మానించినట్లు తెలిపారు. అటువంటి హైడ్రోపవర్ ప్రాజెక్టులు గ్రామసభల అనుమతి లేకుండా జరకూడదని ప్రజలందరూ ముక్తకంఠంతో గ్రామసభ తీర్మానం ఆమోదించారు. అటవీ హక్కు పట్టాల కోసం సుమారు 120 దరఖాస్తులు వచ్చాయని, ఆ దరఖాస్తులు కూడా గ్రామసభ ఆమోదం తెలిపిందన్నారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సర్పంచ్ కొర్ర మంగమ్మ, ఉప సర్పంచ్ సూరిబాబు వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి అగ్రికల్చర్ ఆఫీసర్ పాల్గొన్నారు.

అల్లూరి స్ఫూర్తితో పోరాటం

చింతపల్లి: హైడ్రోపవర్ ప్రాజెక్టుల పేరుతో గిరిజన భూములు, అడవులను ఆక్రమించే యత్నాలు మానుకోవాలని సిపిఎం నేతలు హెచ్చరించారు. శుక్రవారం చింతపల్లిలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్, పార్టీ నాయకులు జి.సత్యనారాయణ, ఎన్.కనకవల్లితో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు రాసిన లేఖను విడుదల చేశారు. ఈ లేఖలో హైడ్రోపవర్ ప్రాజెక్టులకు సంబంధించిన జీవో నంబర్లు 51, 13, 2లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. చిన్నయ్య పడాల్ మాట్లాడుతూ, పంపుడు స్టోరేజ్ హైడ్రోపవర్ ప్రాజెక్టులతో భూములు, పర్యావరణాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయన్నారు. నవయుగ మెగా, ఆదాని, శ్రీ శిరిడి సాయి వంటి కార్పొరేట్ సంస్థలకు గ్రామసభ ఆమోదం లేకుండానే రాష్ట్ర ప్రభుత్వం జీవోలు జారీ చేయడం చట్ట విరుద్ధమన్నారు. నేడు ప్రభుత్వం కార్పొరేట్లకు వత్తాసు పలుకుతోందన్నారు. ఈ ప్రాజెక్టులతో ఎనిమిది మండలాల్లోని సుమారు 250 గ్రామాలు, 50 వేల మంది ఆదివాసులు, 20 వేల ఎకరాల భూములు జల సమాధి కావచ్చని సిపిఎం నేతలు తెలిపారు. ఇటీవల పార్వతిపురం మన్యం జిల్లాలో రెండు పంపుడు స్టోరేజ్ ప్రాజెక్టులు రద్దు చేయడం, స్థానిక ప్రజా వ్యతిరేకత ఫలితమని తెలిపారు.



లేఖను చూపుతున్న చిన్నయ్యపడాల్

కాల పరిమితి సర్క్యులర్ రద్దుపై హర్షం

ప్రజాశక్తి-డుంబ్రిగుడ: ఐకెపిలో పనిచేస్తున్న వివోఏ ల మూడేళ్ల కాల పరిమితి సర్క్యులర్‌ని కూటమి ప్రభుత్వం రద్దు చేయడం పట్ల స్థానిక ఆ సంఘం నాయకులు వివోఏలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తో పాటు కూటమి నాయకుల ఫోటోలకు వారు పాలభిషేకం చేశారు. అనంతరం ఆ సంగం జిల్లా ఉపాధ్యక్షుడు పి.భాస్కర్‌రావు, సీనియర్ నాయకులు టి బాలకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి కే శ్రీనివాస్ మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వం వివోఏలకు మూడేళ్ల కాల పరిమితికి సంబంధించిన జీఓను అమలు చేసిందన్నారు. దీంతో మూడేళ్ల పనిచేసిన వారిని తొలగించే అవకాశం ఉండేదన్నారు. గత ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం మూడేళ్ల కాల పరిమితులు రద్దు చేస్తానని హామీ ఇచ్చి అమలు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో వివోఏలు పాల్గొన్నారు.



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విఒఎలు



గ్రామసభలో మాట్లాడుతూన్న సర్పంచ్

గ్రామ సభలతో సమస్యల పరిష్కారం

ప్రజాశక్తి-అనంతగిరి: గ్రామంలో నెలకొన్న సమస్యలు గ్రామ సభ ద్వారా పరిష్కారం సాధ్యం పడుతుందని టోకూరు సిపిఎం సర్పంచ్ కిల్లో. మోస్య అన్నారు. టోకురు పంచాయతీ పరిదిలో శుక్రవారం ఆదికర్మ యోగి అభియాన్ గ్రామ సభలు నిర్వహించామన్నారు.జాకరవలస, దిగువకంబ వలస గ్రామాలలో సందర్శించి గిరిజనుల సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. గుర్తించిన సమస్యలను నేరుగా కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందజేయున్నట్లు ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం పంచాయితీ కార్యదర్శి శైలజ, .మాజీ సర్పంచ్ లు దొన్ను, సోము, సీపీఎం నాయకులు గెమ్మెల. దేవన్న, ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రదీప్, పెషా కమిటీ సబ్యులు పాంగి. గోపన్న, పాంగి .మద్దు. శిరగం. అప్పలస్వామి . గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కుంగిన కల్వర్టు

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు: మండలంలోని బాబుసాలా పంచాయితీ పరిధిలో భారీ వాహనాలు, లారీలు పరిమితికి మించి రాకపోకలు సాగించడంతో శుక్రవారం కాంద్రంగివలస సమీపంలో కల్వర్టు కుంగింది. దీంతో అటుగా వెళ్లే వాహానాలుదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచాయతీ పరిధిలోనీ పలు గ్రామాలలో రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండడంతో భారీ ట్రక్కుల్లో గ్రావెల్ తరలిస్తుండగా ఒక్కసారిగా కుంగిపోయింది. దీంతో నాలుగు చక్రాల వాహనాలు తిరిగేందుకు వీలు లేకుండా అంతారాయం ఏర్పడింది. దీని నిర్మాణం చేపట్టి కనీసం రెండు సంవత్సరాల గడవక ముందు వంతెన కుంగిపోయిందని,వాహనాలను నియంత్రించాలని స్థానికులు కిముడు వెంకట్, కిముడు ప్రశాంత్, వడ్డే పద్మారావు, రెయ్యల భాస్కరరావు, వంతాల సుందర్రావు ఆరోపించారు.



కుంగిన కల్వర్టు

సమస్యల పరిష్కారానికి చొరవ చూపించండి

-జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ - పిజిఆర్ఎస్‌కు 137 అర్జీలు



వినతులు స్వీకరిస్తున్న కలెక్టర్, పిఒ

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ఐటిడిఎలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థకు 137 వినతులు వచ్చాయి. జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ ఎంజె అభిషేక్ గౌడ్, ఐటిడిఎ పిఒ తిరుమణి శ్రీ పూజ, అసిస్టెంట్ కలెక్టర్ కె.సాహిత్, డిఆర్ఒ కె.పద్మలత సంయుక్తంగా వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులు స్వీకరించారు. స్వీకరించిన వినతులు, ఫిర్యాదులు సంబంధిత అధికారులకు అందించి త్వరితగతన పరిష్కరించాలని ఆదేశించారు.

స్వీకరించిన ఫిర్యాదులు కొన్ని..

పాడేరు మండలం గొందూరు పంచాయతి బొడ్డుమామిడి గ్రామ సర్పంచ్ సీదరి రాంబాబు సర్పంచ్ సిసి రోడ్, డ్రైనేజ్ మంజూరుకు వినతి అందజేశారు. అనంతగిరి మండలం కాశీపట్నం పంచాయతి వై.కొత్తవలస గ్రామస్తులు బి.జ్యోతి, బి.లక్ష్మి, జి.కమల నిరుద్యోగులుగా ఉన్నామని ఆశా కార్యకర్తలుగా నియమించమని కోరుతూ వినతి పత్రం సమర్పించారు. అరకు వ్యాలీ మండలం, సుంకరమెట్ట పంచాయతి పిరిబంధ గ్రామ సర్పంచ్ జి.చినబాబు జిటిడబ్ల్యూ పాఠశాలకు నూతన భవనం నిర్మించాలని అర్జీ పెట్టారు. జికె వీధి మండలం, దుప్పులవాడ పంచాయతి, దుప్పులవాడ గ్రామస్తుడు ఎం.సురేష్, రేషన్ కార్డ్ మంజూరు కొరకు, దేవీపట్నం మండలం తన్నూరు పంచాయతి కె.గొందూరు గ్రామస్తులు టి.శ్రీకృష్ణ, కె.రాములు, టి.సోమలమ్మ డీ ఫారం పట్టా నష్ట పరిహారం కొరకు అర్జీ సమర్పించారు. పెదబయలు మండలం, ఇంజరి పంచాయతి, సాలెబుల గ్రామస్తుడు కె.రంగారావు రెండవ వీధికి బ్రిడ్జి, సిసి రోడ్ మంజూరు కొరకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూ డిడి పిబి పరిమళ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్ బిఎస్ నంద్, డిఆర్ డిఎ పిడి వి మురళీ, ఆర్ అండ్ బి ఇఇ బాల సుందరబాబు, గ్రామ వార్డ్ సచివాలయ నోడల్ ఆఫీసర్ పిఎస్ కుమార్, డిపిఒ కెపి చంద్ర శేఖర్, జిల్లా ఖజానా శాఖాధికారి ప్రసాద్ బాబు, డివిజనల్ డెవలప్మెంట్ అధికారి ఎ జయప్రకాష్, పలువురు తాహాసిల్దార్లు, తదితరులు ఉన్నారు.

పెదబయలు : గోమంగి, కుమ్మరివీధి మధ్య ఉన్న లంక గడ్డ కల్వర్టు నిర్మాణం చేయాలని శుక్రవారం అల్లూరి జిల్లా జాయింట్ కలెక్టర్‌కు గోమాంగి మండల సాధన సమితి వినతి పత్రం పాడేరు ఐటిడిఏ గ్రీవెన్స్ లో అందజేసారు. ఈ సందర్భంగా గోమంగి మండల సాధన సమితి నాయకులు కొమ్మ బాలరాజు, కూడ రాధాకృష్ణ మాట్లాడుతూ: గోమంగి, సంతబయలు, కుమ్మర వీధి మధ్యనున్న కలవర్టు పెద్ద రంధ్రం ఏర్పడడంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుమార్, బి నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన సంస్కృతిని ప్రభుత్వం కాపాడాలి

- ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు మంగరాజు



డప్పులు, నృత్యాలతో సభకు వస్తున్న కళాకారులు



మాట్లాడుతున్న ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు మంగరాజు

ప్రజాశక్తి- చింతూరు: గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలను ప్రభుత్వాలే సంరక్షించాలని ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షుడు మంగరాజు స్పష్టం చేశారు. చింతూరు మండలం బుర్కనకోట గ్రామంలో శుక్రవారం ప్రజానాట్యమండలి ఏఎస్ఆర్ రంప చోడవరం జిల్లా ప్రథమ మహాసభ సిహెచ్ సుబ్బారావు, కష్ణవేణి, కన్నారావు అధ్యక్షతన జరిగింది. మహాసభలో ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.మంగరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. సీనియర్ కళాకారులు ఆసు లక్ష్మయ్య జెండా ఆవిష్కరణ చేసి మహాసభను ప్రారంభించారు. మహాసభ ప్రారంభానికి ముందు ప్రతినిధులుగా హాజరైన 300 మంది కళాకారులు డోలు కొయ్యలు, రేలా, డప్పులు, నృత్యాలతో ర్యాలీగా మహాసభ ప్రాంగణానికి చేరుకున్నారు. మంగరాజు మాట్లాడుతూ ఆదివాసులని, ఆదివాసి సంస్కృతిని వేరుగా చూడలేమని అన్నారు. ఆదివాసీ సాంప్రదాయ నత్యాలు, డోలు కొయ్యల కళారూపాలను ప్రాచీన వారసత్వ సంపదగా గుర్తించి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలఅన్నారు. డోలు కొయ్యల కళారూపాలు ప్రదర్శించడానికి అవసరమైన వస్తువులను, వాయిద్య పరికరాలను కొనుక్కోవడానికి ప్రభుత్వమే ఆర్థిక సహాయం చేయాలని, గుర్తింపు కార్డులు ఇచ్చి, అదేవిధంగా వృద్ధ కళాకారులకు పెన్షన్లు మంజూరు చేసి, ప్రయాణ రాయితీలు కల్పించాలని ఆయన కోరారు. ఐటిడిఎ ఆదివాసి సంస్కతి పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, బడ్జెట్లో నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసితుల సమస్యలు, పునరావాసం ఏర్పాట్లతో పాటు, ఆదివాసీ సంస్కతి సంప్రదాయాలు కూడా పునరుద్ధరించే ప్రయత్నం ప్రభుత్వం చెయ్యాలని, పునరావస్ కేంద్రాల్లో కూడా ఈ సంస్కతి సాంప్రదాయాలను పాటించేందుకు అణువుగా, తగిన సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం జరిగిన మహాసభలో 19 మందితో ప్రజానాట్యమండలి నూతన జిల్లా కమిటీ ఏర్పడింది. అధ్యక్ష, కార్యదర్శులుగా సోడె దుర్గారావు, ఐవి. ఎన్నికయ్యారు, 9 మందితో ఆఫీస్ బేరర్స్‌ని ఎన్నుకోవడం జరిగింది. కోశాధికారిగా ఆసు ప్రసాద్ ఎన్నికయ్యారు. ప్రజాసంఘాల నుండి సౌహార్ద ప్రతినిధులు సందేశాలు ఇచ్చారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్, గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ ఈ మహాసభలో పాల్గొని కళాకారులకు తమ సౌహార్ద సందేశాన్ని ఇచ్చారు.

చలో ఐటిడిఎను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- వి ఆర్‌పురం: ఈనెల 13వ తేదీన నిరుద్యోగ యువత ఆధ్వర్యంలో ఛలో చింతూరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులిసంతోష్ కుమార్ పిలుపునిచ్చారు. శుక్రవారం రేఖపల్లిలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జిఒ నంబర్ 3 తీసివేయడం వలన ఆదివాసి యువత నిరుద్యోగులుగానే మిగిలిపోయారని, మెగా డీఎస్సీలో గిరిజన యువత నష్టపోయారని,ప్రత్యామ్నాయ జిఒను తీసుకొచ్చి చట్టం చేసి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. చింతూరులో 13వ తేదీన జరిగే ధర్నా ప్రదర్శనను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు కారం సుందరయ్య, సత్తిబాబు పోడియం శ్రీరామమూర్తి, మోసం చంద్రరావు, చిక్కాల పద్మారావు పాల్గొన్నారు.

13న ఛలో ఆదివాసీ మహాధర్నా విజయవంతం చేయండి

ఏజెన్సీలో ఆదివాసీ హక్కుల పరిరక్షణకు ఆదివాసీ హక్కులు, చట్టాలు పటిష్టంగా అమలు చేయాలని ఈనెల 13న చింతూరులో జరిగే మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆదివాసీ నిరుద్యోగ సంఘం ఆధ్వర్యంలో సోములగూడెం, రామవరంలో ఆదివాసీ నిరుద్యోగ నాయకులు సోంది విశ్వనాథ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో సోములగూడెం గ్రామపెద్దలు, గిరిజన సంఘం నాయకులు ఆసు లక్ష్మయ్య, రామవరం గ్రామ పీసా ఉపాధ్యక్షులు గొర్రె రాజు మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ఆదివాసీల తలరాత మారడం లేదన్నారు. సోములగూడెం పీసా కార్యదర్శి ఉయిక దుర్గారావు, ఆదివాసీ నిరుద్యోగ సంఘం నాయకులు బీరబోయిన గౌతమ్‌కుమార్, కథల ముత్యాలరెడ్డి, పాయం కన్నారావు, సోడే దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్

కూనవరం: ఏజెన్సీ ప్రాంతంలో నూరు శాతం ఉద్యోగాలు స్థానిక ఆదివాసీలకే ఇవ్వాలని డిమాండ్‌తో ఈ నెల 13 న చింతూరు ఐటిడిఎ కార్యాలయం వద్ద తలపెట్టిన ముట్టడి కార్యక్రమానికి ఆదివాసీ ప్రజలు పెద్దఎత్తున తరలి రావాలని న్యాయవాది మడివి రవితేజ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగంలో 5 వ షెడ్యూల్డ్ ప్రాంతంలోని ఆదివాసీలకు కల్పించిన హక్కులను, చట్టాలను ఉల్లంఘిస్తూ ప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని మండిపడ్డారు. హలో ఆదివాసీ చలో చింతూరు కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదివాసీ నిరుద్యోగ సంఘం నాయకులు సోడి ముత్తయ్య, మినప నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు .

పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలి

ప్రజాశక్తి -సీలేరు: పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు దృష్టి సారించాలని కళాశాల ప్రిన్సిపల్ శంకరరావు పిలుపునిచ్చారు. జికె వీధి మండలం సీలేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిసర ప్రాంతాల్లో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాంలో భాగంగా పిచ్చి మొక్కలు తొలగించే కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ప్రిన్సిపాల్ శంకరరావు మాట్లాడుతూ స్వచ్ఛఆంధ్ర లో భాగంగా ప్రతి ఒక విద్యార్థి పరిసరాలు పరిశుభ్రతపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. కళాశాల కాకుండా గ్రామ, ఇంటి పరిసరాల్లో చెత్తాచెదారం పిచ్చి మొక్కలు లేకుండా తొలగించేందుకు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కామర్స్ లెక్చరర్ శ్రీనివాస్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.




పిచ్చిమొక్కలు తొలగిస్తున్న విద్యార్థులు

పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి- మారేడుమిల్లి: కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జిఎస్‌టి విధానం సామాన్య మధ్య తరగతి ప్రజానీకానికి చాలా ఉపయోగకరం గా ఉందని రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ శిరీషదేవి అన్నారు. మారేడుమిల్లి మండలం కేంద్రంలో శుక్రవారం నియోజకవర్గం పార్టీ పరిశీలకులు కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ సౌజన్యంలో సూపర్ జీ ఎస్టీ సూపర్ సేవింగ్స్ కార్యక్రమం నిర్వహించారు. జిఎస్‌టిపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ప్రభుత్వ యంత్రాంగంపై ఉందన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనలో పారదర్శకత

మౌలిక సదుపాయాల కల్పనలో పారదర్శకంగా వ్యవహరిస్తున్నామని ఎమ్మెల్యే శిరీషదేవి అన్నారు. కుండాడలో శుక్రవారం పంచాయతీ భవనం నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమాన్ని, అభివద్ధిని జోడెడ్లు బండిలాగా నడిపిస్తున్నారని కొనియాడారు. పంచాయతీ భవనం నిర్మాణం ప్రజలు దగ్గరుండి పూర్తి నాణ్యత తో చేయించుకోవాలని కోరారు. పలువురు సమస్యలపై ఎమ్మెల్యే కి విన్నవించగా సంబంధిత శాఖాధికారులకు ఫోన్ చేసి సమస్య పరిస్కారం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చిన్నం బాబు రమేష్, మండల పార్టీ అధ్యక్షులు గురుకు శేషుకుమార్, రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, రాష్ట్ర ఎస్టీ కమిషన్ డైరెక్టర్ గొర్లె దెబోరా సునీత, ఎంపిటిసి కొరగాని సువర్ణ రాజు, జనసేన పార్టీ మండల అధ్యక్షులు మల్లా దుర్గాప్రసాద్, బిజెపి మండల అధ్యక్షులు రేవుల రామకష్ణారెడ్డి పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

మొరాయించిన భద్రాచలం బస్సు

ప్రజాశక్తి- జీకేవీధి : విశాఖపట్నం నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ బస్సు రింతాడ సమీపంలో శుక్రవారం మొరాయించింది. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. విశాఖపట్నం, నర్సీపట్నం, చింతపల్లి, గూడెంకొత్తవీధి, సీలేరు డొంకరాయి, మోతుగూడెం మీదుగా భద్రాచలం వెళ్లే బస్సు గూడెంకొత్తవీధి మండలంలోని రింతాడ గ్రామ పరిసరాల్లో నిలిచిపోయింది. దీంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారు. ఆర్టీసీ సిబ్బందికి సమాచారం అందిన వెంటనే నర్సీపట్నం డిపో అధికారులు చింతపల్లి టూ స్టాప్ బస్సును పంపి, ప్రయాణికులను భద్రాచలం తరలించారు. స్థానికులు మాట్లాడుతూ కండిషన్‌లో ఉన్న బస్సులను ఈ రూట్‌లో నడపాలని కోరారు.

ముగిసిన తపాలా వారోత్సవాలు

ప్రజాశక్తి- గంగవరం: వారం రోజులపాటు స్థానిక ఉప తపాలా అధికారి (సబ్ పోస్ట్‌మాస్టర్) మోహన్ శివప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ తపాలా వారోత్సవాలు ఘనంగా ముగిశాయి. శుక్రవారం సబ్‌పోస్టఆఫీస్ కార్యాలయ ఆవరణలో వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పోస్ట్‌మాస్టర్ మోహన్ శివప్రసాద్ మాట్లాడుతూ తపాలా సేవలను వినియోగదారులకు సమర్ధ వంతంగా అందిస్తున్నట్లు తెలిపారు. బీమా, పొదుపు పథకాల గురించి వినియోగదారులకు వివరించారు. ప్రజలు కూడా తపాలా సిబ్బంది అందిస్తున్న సేవల పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది శ్రీను, గణేష్, బాబీ, శ్రీదేవి, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోస్ట్‌మాస్టర్ శివప్రసాద్

ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు


శిక్షణను పర్యవేక్షిస్తున్న ఎంఇఒ

ప్రజాశక్తి- ముంచింగిపుట్టు: మండలంలోని ఉపాధ్యాయులకు శుక్రవారం టి ఎ ఆర్ ఎల్ రెండవ విడత రెండవ విడత శిక్షణ తరగతులు టి డబ్ల్యూ ఏ ఎస్ బాలురు 2 శిక్షణా తరగతులను స్థానిక ఎంఈఓ కృష్ణమూర్తి, ఎస్ఆర్‌పిల మహా లక్ష్మయ్య , తులసీ లక్ష్మి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గణితంలో సులభ పద్ధతిలో బోధించడానికి, అభ్యసన సామర్థ్యాలు పెంపొందించుటకు కృత్యాధార బోధన ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ శిక్షణ తరగతుల్లో మండల విద్యాశాఖ అధికారి 1,2 కృష్ణమూర్తి, త్రినాథ్ పాల్గొన్నారు.

హుకుంపేట:స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకు సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాలను రాష్ట్ర సమగ్ర కోఆర్డినేటర్ కల్పన శైలజ, జిల్లా కోఆర్డినేటర్ జె.శంకర్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ, వెనుకబడిన విద్యార్థుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించేందుకు ఈ శిక్షణలు ఎంతో ఉపయోగకరమన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు ఎస్. చెల్లయ్య, ఈశ్వరరావు పాల్గొన్నారు.

రోడ్ల నిర్మాణాలు చేపట్టాలి

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు:మండలంలోని అత్యంత మార్మూల ప్రాంతమైన లక్ష్మీపురం గ్రామ పంచాయతీ పరిధి నుండి బుంగపుట్టు గ్రామ పంచాయతీకి మంజూరైన రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కర వేదిక ఐటిడిఎ లో లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ కొర్ర త్రినాథ్ రెండు పంచాయితీల ప్రజలతో సమస్యలతో వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ అభిసె గౌడ్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుంగపుట్టు పీఆర్ రోడ్డు నుండి చుట్టుగొంది వరకు మంజూరు అయిన పీఎం జన్ మన్ రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభం చేయాలనీ కోరారు.లక్ష్మీపురం పంచాయితీలోని లక్ష్మీపురం పాత వీధిలో రోడ్డు, బ్రిడ్జి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేయాలని తెలిపారు. అర్లాయిపుట్ జంక్షన్ నుండి బొక్కాయిగూడ వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు అయినప్పటికీ పనులు ప్రారంభం కాలేదన్నారు. లక్ష్మీపురం, బుంగపుట్టు గ్రామ సచివాలయ భవనలు నిర్మాణం అర్ధాంతంగా నిలిచిపోయాయని , వాటిని తక్షణమే నిర్మాణాలకు చర్యలు తీసుకొని పూర్తి చేయాలని తెలిపారు. వినతి సమర్పించిన వారిలో వార్డు నెంబర్ ,పిసా సభ్యులు పి.చందర్ రావు, కె.గోపాల్, కె.రామ్మూర్తి, సురేష్, కె.భాస్కర్ పాల్గొన్నారు.

సమాజానికి విద్యార్థులే మూలం



మాట్లాడుతున్న న్యాయమూర్తి శ్రీ భరణి.

ప్రజాశక్తి-చింతపల్లి: . విద్య అనే శక్తిని సమాజ హితం కోసం వినియోగించాలని చింతపల్లి ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి డి. శ్రీ భరణి సూచించారు. శుక్రవారం చింతపల్లి గిరిజన సంక్షేమ గురుకుల కళాశాలలో మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సుకు స్థానిక ప్రిన్సిపాల్ రామేశ్వరంతో కలిసి ఆమె ముఖ్య అతిథిగా హాజరై, విద్యార్థులకు విలువైన సూచనలు చేశారు.న్యాయమూర్తి శ్రీ భరణి మాట్లాడుతూ, సెల్ ఫోన్‌లో మాట్లాడుతూ వాహనం నడపడంతో ప్రమాదాలు జరిగి ఎన్నో కుటుంబాలను శోకసముద్రంలో ముంచుతున్నాయన్నారు. యువత డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.సమాజ మార్పుకు విద్యార్థులే మూలస్తంభాలు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి కోర్టు లాయర్లు రాజారావు, గోవర్ధన్ గిరి, పేరా లీగల్ వాలంటీర్ కవడం కృష్ణ, కళాశాల అధ్యాపకులు , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

హామీలను అమలు చేయకుంటే సమ్మె

కాఫీ కార్మికుల ఆగ్రహం


నినాదాలు చేస్తున్న కాఫీ కార్మికులు

ప్రజాశక్తి-చింతపల్లి:గత సంవత్సరం నవంబర్‌లో కాఫీ కార్మికుల సంఘం (సిఐటియు), ఆంధ్రప్రదేశ్ అటవీ అభివృద్ధి సంస్థ (ఏపీ ఎఫ్‌డిసి) యాజమాన్యాల మధ్య పది డిమాండ్లపై కుదిరిన ఒప్పందాన్ని అమలు చేయడంలో యాజమాన్యం విఫలమైందని కాఫీ కార్మిక సంఘ నాయకులు ఆరోపించారు. శుక్రవారం చింతపల్లిలో సమావేశమైన కార్మికులు, యాజమాన్య నిర్లక్ష్య వైఖరిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రీజనల్ మేనేజర్ సంతకం చేసిన అగ్రిమెంట్‌లో పేర్కొన్న అంశాలు ఇప్పటికీ అమలు కాలేద న్నారు. కూలీలకు నెలకు 26 రోజులపాటు పని దినాలు కల్పించాలని, కూలీ రేట్లు, పండ్ల రేట్లు పెంచాలని, ప్లాంటేషన్ కండక్టర్ నియామకాలు చేపట్టాలన్నారు. పర్మినెంట్ కార్మికుల నివాస గృహాలను మరమ్మత్తు చేయాలని యూనియన్ పలుమార్లు విజ్ఞప్తి చేసినా, యాజమాన్యం పట్టించుకోలేదన్నారు. గ్రూప్ ఇన్సూరెన్స్, వైద్య సహాయం, పండుగల అడ్వాన్సులు ఇవ్వలేద న్నారు. తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే సమ్మె అనివార్యమవుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాఫీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.కనకవల్లి, ప్రధాన కార్యదర్శి ఎల్. సుందరరావు, సుందరమ్మ, కాంతమ్మ, మోరి వెంకటగిరి, రాజారావు, వెంకటేష్, రాజు, ఆర్యోగం, రామారావు, కాంతారావు, శివ, రాజేశ్వరి పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యంపై అవగాహనా ర్యాలీ



పాడేరులో నిర్వహిస్తున్న ర్యాలీ

ప్రజాశక్తి-పాడేరు టౌన్: ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజీ ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా కేంద్రం పాడేరులో శుక్రవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులు, అత్యవసర పరిస్థితుల్లో మానసిక ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ హేమలత దేవి మాట్లాడుతూ మానసిక ఆరోగ్యంపై అవగాహన కలిగి ఉండాలని, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో చాలామంది ఒత్తిడిని తట్టుకోలేక పోతున్నారని, విద్యార్థుల ప్రతిభను మించి వారిపై ఒత్తిడి తెస్తున్నారన్నారు. తల్లిదండ్రులు ఆలోచనల్లో కూడా మార్పు రావాలని సూచించారు. అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ సైకియాట్రి టిఎస్ఎన్ రాజు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పశువులకు వైద్య పరీక్షలు


పశువులకు వ్యాక్సినేషన్ చేస్తున్న వైద్యులు

ప్రజాశక్తి-అనంతగిరి:పశువులు, మేకలకు ముందస్తు జాగ్రత్తగా డెక్కజడుపు, లంపి వ్యాధి టీకాలు వేసామని కాశీపట్నం పశువైద్య శాఖ డాక్టర్ సాగరి .గణేశ్వరరావు తెలపారు. గుమ్మకోట, భీమవరం, గుట్టలపాడు, గరుగుబిల్లి పంచాయతీ పరిధి పలు గ్రామాలలో సందర్శించారు. పశువుల వ్యాధులపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.పాకలు పరిశుభ్రంగా ఉంటే పశువులు ఆరోగ్యంగా ఉంటాయని తెలిపారు

రెండు అంగన్వాడీ కార్యకర్తల పోస్టులకు
20 దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి-సీతమ్మధార : ఐసిడిఎస్ అర్బన్ పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో ఇద్దరు కార్యకర్తలు, 21మంది ఆయా పోస్టుల నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. అంగన్వాడీ టీచర్ పోస్టులకు శుక్రవారంతో గడువు ముగియగా, మద్దిలపాలేనికి ఏడు, ఎంటి.పాలెంలో అంగన్వాడీ కార్యకర్త పోస్టుకు 13 దరఖాస్తులు వచ్చాయని సిడిపిఒ కె.నీలిమ తెలిపారు ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు ఈనెల 14వరకు గడువు ఉందన్నారు ధ్రువపత్రాల పరిశీలనకు దరఖాస్తుదారులకు నేరుగా ఫోన్ ద్వారా సమాచారం అందిస్తామని తెలిపారు.

పిడుగుపాటుకు మూగజీవాల మృత్యువాత

ప్రజాశక్తి-ముంచింగిపుట్టు:మండలంలోని మాకవరం గ్రామపంచాయతీ పరిధిలో గల అరబీరు గ్రామంలో శుక్రవారం సాయంత్రం విపరీతమైన ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసి పిడుగు పడటంతో ఆరు మూగజీవులు మృతి చెందాయి. అధికారులు గుర్తించి పశువులను నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

తల్లిదండ్రుల సహకారంతోనే
బాల్య వివాహాల నిర్మూలన

ప్రజాశక్తి-చింతపల్లి:బాల్య వివాహాల నిర్మూలన తల్లిదండ్రుల సహకారంతోనే సాధ్యమని చింతపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. శుక్రవారం గడపరాయి గ్రామంలో జరిగిన 'ఆది కర్మయోగి అభియాన్' కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, తమ కుమార్తెల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చదువుపై దృష్టి సారించేలా వారిని ప్రోత్సహించాలని పుష్పలత కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మొక్కల వెంకటరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వేములపూడి పరమేశ్వరరావు, సచివాలయ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహన అవసరం

ప్రజాశక్తి -పాడేరు : సూపర్ జిఎస్‌టిపై అందరికి అవగాహన అవసరమని జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. ఇది మంచి పరిణామమని, దీనిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలనిపిలుపునిచ్చారు. కాఫీ హౌస్‌లో వాణిజ్య పన్నులశాఖ, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన రెండు రోజుల ప్రదర్శన, విక్రయాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వినియోగదారులకు ప్రయోజనం కల్గించే విధంగా జిఎస్‌టిని నాలుగు శ్లాబుల నుంచి రెండే శ్లాబులకు పరిమితం చేశారన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ . ఎం.జె. అభిషేక్ గౌడ, ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీపూజ, సహాయ కలెక్టర్ సాహిత్, సహాయ కమిషనర్ అచ్చయ్య పాల్గొన్నారు.

చింతపల్లి: చింతపల్లి మేజర్ పంచాయతీగడపరాయి ప్రాంతంలో చింతపల్లి టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు రీమల ఆనందరావు ఆధ్వర్యంలో టిడిపి అరకు పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు లక్కోజు నాగభూషణంతో కలిసి సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కల్పించారు. . కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి అరుగుల అనిల్ కుమార్, జనరల్ సెక్రటరీ చిన్న ఖాసిం వలి, కోశాధికారి కిముడు అప్పారావు, నాయకులు కోరాబు గాంధీ పడాల్, డిపో సేల్స్ మాన్ కొర్ర సుబ్బారావు పాల్గొన్నారు.

కుట్టు శిక్షణా కేంద్రం ప్రారంభం


ప్రారంభిస్తున్న ట్రస్టు చైర్మన్ వరలక్ష్మి శ్రీనుబాబు

ప్రజాశక్తి-అరకులోయ రూరల్: అరకులోయ మండలం లోతేరు పంచాయతీ మారుమూల గ్రామలైన ధనసానివలస గ్రామంలో శుక్రవారం మహిళలకు సిఎన్ సి ట్రస్టు ఆధ్వర్యంలో బట్టలు పంపిణీ చేశారు. అనంతరం లోతేరు కొండవీది, దడదడవలస గ్రామంలో మహిళలు వారి స్వయం ఉపాధి కల్పనకు కుట్టు మిషన్ ట్రైనింగ్ సెంటర్ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ వరలక్ష్మి శ్రీనుబాబు, సెక్రెటరీ కిల్లో అప్పలస్వామి మాట్లాడుతూ, కుట్టు మిషన్ ట్రైనింగ్ పూర్తి చేసిన మహిళలకు సిఎన్సి ట్రస్ట్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్లు ఇప్పిస్తామని తెలిపారు. లోతేరు, ఇరగాయి పంచాయితీ పరిధి మారుమూల గ్రామాల్లో కుట్టు మిషన్ల ద్వారా మహిళలకు స్వయం ఉపాధి కల్పించడం కోసం సిఎన్ సి ట్రస్టు ద్వారా ప్రారంభించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు తెలగంజి బికారి, అడారి అజయ్ కుమార్, మాదల శ్రీనివాసరావు, కిల్లో సింహాద్రి, సోమేలి రాజేంద్రప్రసాద్, దూసరి కృష్ణ,మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

13న మెగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-హుకుంపేట: మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గిరిజన విలేకరుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీ సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు పత్రిక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేయాలని సభ్యులు కే. గణేష్, అఖిల్, కే. ఆనంద్, కే.గంగాధర్, కే.కొండబాబు, ఎం. నాగరాజు, ఉదయ్ కుమార్, శ్రీను పిలుపునిచ్చారు.

బాణసంచా అక్రమ నిల్వలపై చర్యలు

ప్రజాశక్తి -జి.మాడుగుల: దీపావళి సందర్భంగా బాణాసంచా తయారిదారులు అక్రమంగా నిలువలు ఉంచిన వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని సీఐ శ్రీనివాసరావు శుక్రవారం విలేకరులకు తెలిపారు అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల ప్రకారం బాణాసంచా తయారీ నిల్వ ప్రభుత్వం నిబంధనలు పాటించాలని, లేకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.

'చలో గొంటువానిపాలెం' ప్రకటిస్తాం

ప్రజాశక్తి-రాజవొమ్మంగి:అధ్వానంగా ఉన్న గొంటువాని పాలెం రహదారి నిర్మాణం చేపడతామని ఉన్నతాధికారులు హామీ ఇచ్చిన నేపథ్యంలో అధికారులు హామీ నెరవేర్చక పోవడంతో ఛలో గొంటువానిపాలెం కార్యక్రమం తేదీ త్వరలో ప్రకటించడం జరుగుతుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండ్ల సూరిబాబు శుక్ర వారం తెలిపారు. మండలంలోని కేశవరంలో సిపిఎం మండల కమిటీ సమావేశం పార్టీ సభ్యులు కుంజం జగన్నాథం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు కొండ్ల సూరిబాబు మాట్లాడుతూ సెప్టెంబర్ 12న గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు , సిపిఎం రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు లోతా రామారావు పిలుపుమేరకు ఆదివాసీ జెఎసి, ఆదివాసీ గిరిజన సంఘాలు ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, వాహన యూనియన్ నేతలు, రైతులు, పలువురు వర్తక వ్యాపారులు, ఉద్యోగులు, ప్రయాణికులు పలు రాజకీయ పార్టీ నేతలు వందలాది మంది స్వచ్ఛంధంగా ఛలో గొంటువానిపాలెం కార్యక్రమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. 12గంటలు బాటు రహదారిపై ఆందోళన కొనసాగించిన నేపథ్యంలో రంపచోడవరం ఐటిడిఎ పిఒ, పోలీస్ ఉన్నతాధికారులు గత నెల 28న కాంట్రాక్టర్ తో మాట్లాడి పనులు ప్రారంభిస్తామని తెలిపారని ఆందోళనకారులు అక్టోబర్ 9 వరకు సమయం ఇచ్చి ఆ సమయంలో రహదారి పనులు చేపట్టకపోతే అక్టోబర్ 10 న మరో ఉద్యమం చేపడతామని అధికారులకు తెలియజేసిన నేపథ్యంలో 9వ తేదీలోగా రహదారి నిర్మాణం చేపట్టే లాగా చర్యలు చేపడతామని ఉన్నత అధికారులు హామీ ఇచ్చారని నేటికీ ఆ హామీ అమలు చేయకపోవడంతో మరోసారి ఉద్యమం చేపట్టాలని సిపిఎం మండల కమిటీ ఏకగ్రీవ తీర్మానం చేసిందన్నారు. 10న ధర్నా చేపట్టవలసిన నేపథ్యంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఇటీవల అనారోగ్యానికి గురవడంతో తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని తదుపరి తేదీ త్వరలో ప్రకటిస్తామని సూరిబాబు తెలిపారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సిపిఎం మండల నాయకులు పాండవుల సత్యనారాయణ,కె దొరబాబు,కె గంగరాజు, రాంబాబు,టి శ్రీను, సింగిరెడ్డి అచ్చారావ్, రామరాజు,ఎం గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ప్రజాశక్తి- విఆర్‌పురం: మండలంలోని రేకపల్లి పంచాయతీ పరిధిలో శుక్రవారం పారిశుధ్య పనులు ముమ్మరంగా నిర్వహించారు. వీధుల్లోని చెత్తాచెదారాన్ని తొలగించడం, మురికి కాలువలను శుభ్రపరచడం, నీరు నిల్వ ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులు చేయిస్తున్నట్లు సర్పంచ్ పూనం సరోజిని తెలిపారు. వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా అరికట్టడానికి, గ్రామంలోని వీధులు, రోడ్ల వెంబడి పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించి డంపింగ్ యార్డుకు తరలిస్తున్నామన్నారు. వర్షం వల్ల డ్రైనేజీల్లో నీరు నిల్వ లేకుండా చేయించామన్నారు. ఎంపిడిఒ ఇమ్మానుయేలు మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలాగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మావోయిస్టుల సమాచారం తెలపండి

ప్రజాశక్తి-చింతూరు: ఏడుగురాళ్లపల్లి సంతలో శుక్రవారం చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో సంతకు వచ్చిన ప్రజలతో మమేకమై వివిధ గ్రామాల్లో ప్రజలతో మావోయిస్టుల ఉనికిని పసిగట్టి తమకు తెలపాలని కోరారు. తెలిపిన వారి పేర్లను గొప్యం గా ఉంచుతామని పేర్కొన్నారు. సైబర్ నేరాల గురించి, ట్రాఫిక్ నియమ నిబంధనలు గూర్చి తెలిపారు. డిజిటల్ అరెస్ట్ నెపంతో ఫోను ద్వారా బెదిరించే ఆర్థిక నేరాలు, మోసాలు గూర్చి అవగాహన కల్పించారు, ఇతర ఆర్థికంగా జరిగే మోసాల గూర్చి వివరించారు . ఈ సందర్భంగా ఏడుగురాళ్ళ పల్లి సంత మార్కెట్ ఏరియాలో, సర్వేల గ్రామంలోనూ డ్రోన్ కెమెరాలతో సర్వే చేసి పరిశీలించారు. కార్యక్రమంలో సిఐ, ఎస్సైతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కాఫీ రైతులకు సిపిఎం మద్దతు

ప్రజాశక్తి- జికె.వీధి : మండలంలోని పెదవలస, చాప్రతిపాలెం గ్రామంలోని రైతులు ఎన్ఎస్ 516ఇ రోడ్డు విస్తీర్ణంలో కాఫీ మరియు మిరియాల తోటలో సర్వం కోల్పోయి పరిహారం చెల్లించాలంటూ రోడ్డుపై ఐదవ రోజు రిలే నిరాహార దీక్ష చేపడుతున్న గ్రామ ప్రజలకు సిపిఎం నాయకులు మద్దతు పలికారు. గాలికొండ ఎంపిటిసి బుజ్జి బాబు మాట్లాడుతూ ప్రజలు సమస్యల్లో ఉంటే సిపిఎం ఎప్పుడూ తోడుగా ఉంటుందని తెలిపారు. నేషనల్ హైవే విస్తరణలో నష్టపోయిన రైతులకు వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులకు ఆదుకోవాలని లేదంటే ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

బోధనేతర కార్యక్రమాల బహిష్కరణ


చింతూరు ఎంఇఒకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి- మారేడుమిల్లి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) నాయకత్వం పిలుపుమేరకు మారెడ్డిమిల్లి అధ్యక్షులు డి మహేష్, కార్యదర్శి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాలల్లో శుక్రవారం నుండి అన్ని పాఠశాలలో బోధ నేత కార్యక్రమాలు బహిష్కరిస్తున్నమని మండల విద్యాశాఖ అధికారి ముత్యాలరావుకి వినతిపత్రం అందజేయడం జరిగింది. మితిమీరిన బోధనేతర కార్యక్రమాల వలన బోధనా సమయం హరించుకుపోతోందని, ఉపాధ్యాయులకు కూడా బోధనపై ఆసక్తి తగ్గిపోయే విధంగా బోధనేతర కార్యక్రమాలు పెరిగిపోయాయని పలు ధఫాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా, ఏమాత్రం పట్టించుకోనందున అక్టోబర్ 10వ తేది నుంచి బహిష్కరించాలని, కేవలం బోధనకే పరిమితమై బోధనలో మరింత నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ నిర్ణయం చేసిన విషయాన్ని శుక్రవారం మండల ఎంఈఓ 2 ముత్యాలరావు దష్టికి తీసుకువెళ్లారు. ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన పనులు మాత్రమే ఉపాధ్యాయులు చేపడుతారని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయ రెడ్డి, సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

చింతూరు: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమైక్య ఆధ్వర్యంలో శుక్రవారం నుంచి పాఠశాలలలో బోధనేతర పనులు విద్యాశక్తి బహిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఫ్యాప్టో చింతూరు కమిటీ ప్రకటించింది. విద్యా శక్తి 2.0 వంటి సీజనల్ ప్రచార కార్యక్రమాలను చేపట్టబోమని తెలుపుతూ శుక్రవారం ఎంఇఒకు వినతిపత్రం అందించారు. ఉపాధ్యాయుల హాజరు, మధ్యాహ్న భోజన పథకం సంబంధించిన విద్యార్థుల హాజరు పనులు మాత్రమే చేపడతామన్నారు. కార్యక్రమంలో చింతూరు మండల ఫ్యాప్టో కమిటీ హాజరైనారు. కార్యక్రమంలో పండా కష్ణయ్య యుటిఎఫ్. శ్యామల సుబ్బయ్య ఎటిఎ బొగా ముత్తయ్య. కురసం బ్రహ్మయ్య యుటిఎఫ్, పూరి జయ, కృష్ణకుమారి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: క్రియేటివ్ హార్ట్స్ అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ వ్యవస్థాపకుడు అంజి ఆకొండి కాట్రేనికోన అమలాపురం వారు ఇటీవల విద్యార్థులకు నిర్వహించిన రాష్ట్ర స్థాయి చిత్రలేఖన పోటీలలో రాజకొమ్మంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిత్రలేఖన ఉపాధ్యాయునికి గ్రేట్ క్రియేటివ్ టీచర్ అవార్డ్‌తో సత్కరించారు.అలాగే పాఠశాలలో చదువుతున్న 60 మంది విద్యార్థులు చిత్రలేఖనం పోటీల్లో పాల్గొనగా వారిలో జె.లలితాభాను పదోతరగతి విద్యార్థిని గ్రేట్ క్రియేటివ్ ఆర్ట్ స్టూడెంట్ అవార్డ్ గెలుపొందగా బి.జీవన్ దుర్గేంద్ర (ఆరో తరగతి)ఎ బాల సహశ్రీ విద్యార్దులు బహుమతులు గెలుపొందారు.ఈ సందర్భంగా పాఠశాలలో శుక్రవారం అభినందన కార్యక్రమం జరిగింది.

పాఠశాల హెచ్ ఎం ఎ.ఆదిలక్ష్మి మాట్లాడుతూ చదువు తో పాటు సాంస్కతిక కళలు,ఆటల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. ఉపాధ్యాయులు శివకృష్ణ, బొజ్జయ్య తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పనకు కృషి చేయాలి

ప్రజాశక్తి-రాజవొమ్మంగి: మండలంలోని అన్ని పంచాయతీల గ్రామాల్లో మాలిక వసతులకు అధికారులు కృషి చేయాలని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ అంబేద్కర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, హౌసింగ్ గ్రౌండింగ్,పీఎం జన్ మన్, ఆది కర్మయోగి విలేజ్ డెవలప్మెంట్ ప్లాన్స్, పి4లో భాగంగా బంగారు కుటుంబాలు, అంగన్వాడీ కేంద్రాలు, స్కూల్,హాస్టల్ వద్ద పారిశుద్యం, వంటి అంశాలపై అధికారులతో సమీక్షించారు. వసతిగృహాల్లో త్రాగునీరుగా వేడినీరు ఉపయోగించేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ లోకుల యాదగిరిశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్, ఎడ్యుకేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలకు బోర్ వెల్ ఏర్పాటు


ప్రజాశక్తి-కూనవరం: మండలంలోని నర్సింగ్‌పేట ప్రభుత్వ గిరిజన ఆశ్రమ హైస్కూల్ బాలికలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని, వరదల సమయంలో నీటి సరఫరా ఆగిపోవడం, తరచూ జరిగే విద్యుత్ అంతరాయాల వల్ల బోరు పనిచేయకపోవడం వలన విద్యార్థినులు ఇబ్బంది పడుతున్నారని పాఠశాల హెచ్ఎం, ఎంఇఒ అభ్యర్థన మేరకు సమారిటన్స్ ఫర్ ద నేషన్ సంస్థ , వీ కేర్ సంస్థ ప్రాజెక్ట్ 'సుజల' కింద రూ.2 లక్షల వ్యయంతో రెండు నీటి హెడ్ ట్యాంకులు ఒక హ్యాండ్ బోరువెల్ ఏర్పాటు చేశారు. వ్యవస్థాపకులు రామ్‌కుమార్, వాలంటీర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, మేనేజ్‌మెంట్ మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట్

విఒఎల సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం

ప్రజాశక్తి -కూనవరం : మండలంలోని టేకులబోరు గ్రామంలో సాయి ప్రశాంతి డిగ్రీ కాలేజ్‌లో సిఐటియు ఆధ్వర్యంలో సిఐటియు ఆధ్వర్యంలో విఒఎల సమావేశం శుక్రవారం నిర్వహించారు. కూనవరం మండల వెలుగు యానిమేటర్ యూనియన్ నూతన కమిటీ 12 మందితో ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా తలగాని మణి, తులసిను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు సీతారామయ్య మాట్లాడుతూ లైవ్ మీటింగ్‌లు నిలుపుదల చేయాలని, యూనిఫాంలను ఇచ్చి కనీస వేతనాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 5జి సెల్ ఫోన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. వివో ఏలు చేస్తున్న ఈ పోరాటానికి సిఐటియు ఎప్పుడూ మద్దతుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. విఒఎలపై పనివారాన్ని తగ్గించి రాజకీయ వేధింపులు ఆపాలఅన్నారు. కార్యక్రమంలో మండల విఒఎలు పాల్గొన్నారు.

చింతూరు: మండల వెలుగు విఒఎల మండల మహా సభకి విఒఎల నాయకులు గొర్రె లక్ష్మయ్య అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా సిఐటియు రంపచోడవరం జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లపు వెంకట్ మాట్లాడుతూ వెలుగు విఒఎల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, వివోఏలకు 5 జి స్మార్ట్ ఫోన్లు ఇవ్వాలి. పని భారాన్ని తగ్గించాలని, హెచ్ఆర్ పాలసీని అమలు చేయాలన్నారు. కనీస వేతనం అమలు చేయడంతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం వెలుగు విఒఎల యూనియన్ నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బంగారు కొండ, కార్యదర్శిగా గొర్రె లక్ష్మయ్య, కోశాధికారిగా కుర్సం రాధ, వీరితో పాటు మరో ఎనిమిది మందిని మండల కమిటీలో ఎన్నుకోవడం జరిగింది. మండల మహాసభలో చింతూరు సిఐటియు మండల కార్యదర్శి పోడియం లక్ష్మణ్ పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు

పునరావాసం, పరిహారం కల్పించాలి

ప్రజాశక్తి-కూనవరం: కూనవరం పంచాయతీ పరిధిలో 18 సంవత్సరాలు నిండిన యువతకు పోలవరం పునరావాసం పరిహారం ఇవ్వాలని కూనవరం నుండి టేకులబోరు వరకు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం ర్యాలీ నిర్వహించి స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం పట్టణ కమిటీ కార్యదర్శి కొండా ఈశ్వర్లు మాట్లాడుతూ ఈ సమస్యపై నేటికీ యువత ఎదురు చూస్తున్నారని పోలవరం కట్ ఆఫ్ డేట్ 2022 లోన 10వ నెల కారణంగా అనర్హులుగా నిర్ధారించబడి యువత ఇబ్బంది పడుతున్నారన్నారు.ఈ ప్రాంతంలో కనీసం నివాసం కూడా లేని అనర్హులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో పేర్లు ఉండటం ఇతర రాష్ట్రాల వారి పేర్లు సైతం పోలవరం ప్యాకేజీలో రావడం బాధాకరమన్నారు. పునరావాసం పరిహారం కల్పించే వరకు ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలగాని నాగరాజు, గడ్డిపాటి షణ్ముఖరావు, జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరరావు,మండల కార్యదర్శి బాబు బొర్రయ్య తదితరులు పాల్గొన్నారు.